# ఘనంగా తిరంగా..

- వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం
- కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ ఆఫీసుల్లో పతాకావిష్కరణ
- హాజరైన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- కేసీఆర్ భవన్‌లో జెండాను ఎగుర వేసిన మాజీ మంత్రి గంగుల

కరీంనగర్ బల్దియా కార్యాలయ ఆవరణలో జెండా వందనం చేస్తున్న మేయర్ సునీల్‌రావు, కమిషనర్, కార్పొరేటర్లు

గంగాధర: జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కార్పొరేషన్, ఆగస్టు 15: జిల్లావ్యాప్తంగా

తిమ్మాపూర్ రూరల్ : క్యాంప్ ఆఫీస్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలు, ముఖ్యకూడళ్లు, వివిధ స్వచ్ఛంద, సంఘాలు, పార్టీల ఆధ్వర్యాల్లో ఆ యా కార్యాలయాల్లో జాతీయ జెండాల ను ఆవిష్కరించారు. కరీంనగర్ కార్పొరేషన్ కార్యాలయం, మేయర్ క్యాంపు ఆఫీసు, వి వి ధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మేయర్ సునీల్‌రావు పతాకవిష్కరణ చేశారు. డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, ఇన్‌చార్జి కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కమిషనర్ సువార్త ఉన్నారు. కలెక్టర్ క్యాంపు ఆఫీసులో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి పతాకావిష్కరణ చేసి జెండా వందనం సమర్పించారు. చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.చరణ్, ఎంఐఎం ఆఫీసు దారుసలాంలో ఆపార్టీ నగరాధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి లక్ష్మణ్ జాతీయ జెండా ఎగరేశారు. కలెక్టరేట్‌లో సీపీవో కొమురయ్య, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, జిల్లా జైళ్ల శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు. నగరంలోని ఎం ఆర్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, సంఘ గౌరవ అధ్యక్షుడు ఎం.రాజేందర్, అధ్యక్షుడు నాంచారి రాజయ్య జెండాను ఎగురవేశారు. రాంనగర్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు చల్లహరి శంకర్ పతాకావిష్కరణ చేయగా యూనియన్ అధ్యక్షుడు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి మల్లేశం ఉన్నారు. కొత్తపల్లి, ఆగస్టు 15 : ముకరంపుర వాణీనికేతన్ పాఠశాలలో డైరెక్టర్ రేణుక జెండా ఎగురవేయగా కిడ్స్ కేర్ ఇన్‌చార్జి సందీప్ జేసన్ పాల్గొన్నారు. రేకుర్తిలోని ప్యారడైజ్, కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ విద్యా సంస్థల్లో చైర్మన్ డా పి ఫాతిమారెడ్డి జెండా విష్కరణ చేయగా సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ వసంత, భార్గవ్, నిరంజన్, వైస్ ప్రిన్సిపాల్ ఏ మధు, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. కొత్తపల్లి బల్దియాలో చైర్మన్ రుద్ర రాజు పతకావిష్కరణ చేయగా కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా సంఘ భవనంలో జెండా ఎగురవేశారు. కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, నరసింహాస్వామి, శారద, సునీత, సబిత, లక్ష్మీ, హర్మీందర్‌సింగ్, రాజేశ్, భరద్వాజ్ ఉన్నారు.

**వైద్యశాలల్లో**

రామడుగు: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వీర్ల వెంకటేశ్వర్‌రావు

విద్యానగర్, ఆగస్టు 15 : జిల్లా దవాఖానలో సూపరింటెండెంట్ గుండా వీరారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఉత్తమ సిబ్బందికి ప్రశంసా పత్రం అందించారు. ఆర్ఎంవో డాక్టర్ నవీనా, ఎడీ షమీమ్, వైద్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుజాత తన ఆఫీసులో పతాకావిష్కరణ చేశారు. మెడికవర్‌లో కరీంనగర్‌లో మొట్ట మొదటి ఇంటర్‌వెన్షనల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సంజయ్ కమిన్వర్, జెండావిష్కరణ చేశారు. కార్డియాలజిస్టు డాక్టర్ కిరణ్‌కుమార్, సిటీ సర్జన్ రాజేంద్ర ప్రసాద్, సిటీ అనస్థిషియా డాక్టర్ విష్ణువర్ధన్, క్రిటికల్ కేర్ వైద్యులు ఉపేందర్ రెడ్డి, అనస్థిషియన్స్ వినయ్, గ్యాస్ట్రో దిలీప్, జనరల్ ఫిజిషియన్ నాగరాజు, మెడికల్ సూపరింటెండెంట్ రవి, మల్లారెడ్డి, మేనేజర్ కోట కరుణాకర్, ఆపరేషన్ మేనేజర్ సాయి, చరణ్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్ ఉన్నారు.

**విద్యుత్ సర్కిల్ ఆఫీసులో..**

ముకరంపుర, ఆగస్టు 15: విద్యుత్ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందులో డీఈ లు పీ విజయేందర్‌రెడ్డి, జే రాజం, ఎం తిరుపతి, ఎస్ లక్ష్మిరెడ్డి, గోపికృష్ణ, కాళిదాసు, ఎస్ ఏవో రాజేశం, రాజేంద్రప్రసాద్, బీ చంద్రయ్య రఘుపతి పాల్గొన్నారు. కరీంనగర్ వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రంలో కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మంజులత జెండాను ఆవిష్కరించారు.

**పోలీస్ కమిషనరేట్‌లో**

రాంనగర్, ఆగస్టు 15: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ గాడ్స్ వద్ద సీపీ అభిషేక్ మొహంతి, కమిషనరేట్ ఏవో ఆఫీసు వద్ద అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ జెండాను ఎగురవేశారు. జిల్లా జైలు లో పర్యవేక్షణాధికారి కే శ్రీనివాస్ జెండాను ఎగురవేశారు. జైలు వైద్యాధికారి కె . వేణుగోపాల్ జైలర్ శ్రీనివాస్, రమేశ్, డిప్యూటీ జైలర్లు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎల్ . రమేశ్, ఆర్‌బీబీపీఆర్‌బీ బీఈడీ కాలేజీలో రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి పతాకాన్ని ఎగురవేయగా గోపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. సీపీఐ ఆఫీసు బద్దం ఎల్లారెడ్డి భవన్‌ఎదుట జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జెండాను ఎగురవేయగా నగర కార్యదర్శి కసిరెడ్డి సరేందర్‌రెడ్డి, కొయ్యడ సృజన్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, బుచ్చన్న, పైడిపల్లి రాజు ఉన్నారు. జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్ జెండా ఎగురవేయగా మాతంగి నారాయణ, రాజు ,అమర్ ఉన్నారు. ఓబీసీ ఆఫీసులో సంఘం జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు జెండా ఎగురవేశారు. తెలంగాణ నాయిబ్రహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య జెండా ఎగురవేయగా జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాం, గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, నగర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఉన్నారు. టీ భవన నిర్మాణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు మద్దెల రాజేందర్ జాతీ య జెండాను ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు రాంగోపాల్‌రెడ్డి, నర్సింహనాయక్, నాగభూషణం ఉన్నారు.

**విద్యాసంస్థలు, కార్యాలయాల్లో..**

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 15 : శాతవాహన యూనివర్సిటీలో రిజిస్ట్రార్ వరప్రసాద్, ఎస్సారార్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీశైలం, అల్ఫోర్స్‌లో నరేందర్ రెడ్డి, పారమితలో ప్రసాద్ రావు, సిద్ధార్థలో శ్రీపాల్ రెడ్డి, భగవతిలో రమణారావు, మానేరుల్లో అనంత రెడ్డి, వాణీనికేతన్‌లో డైరెక్టర్లు, ఓవెల్స్ పాఠశాలలో కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఇంగ్లిష్ యూనియన్ స్కూల్‌లో పబ్లిక్ సివిల్ రైట్స్ థర్డ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, జుడిషియరీ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాబ్ సరళా రేఖ హాజరై సంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు.

**కేసీఆర్ భవన్‌లో..**

కరీంనగర్ రూరల్:ఆగస్టు15: తీగలగట్టుపల్లిలోని బీఆర్ఎస్ ఆఫీసు ఉత్తర తెలంగాణ కేసీఆర్ భవన్‌లో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణను సాధించామని గుర్తుచేశారు. ఇందులో బీఆర్ఎస్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు చల్ల హరిశంకర్, పెండ్యాల మహేష్, సంపత్, బెజుగం మధు, ఆంజనేయులు, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు. కరీంనగర్ మండల పరిషత్‌లో ఎంపీడీవో ఆకుల సంజీవరావు పతాకావిష్కరణ చేయగా ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, సూపరింటెండెంట్ సంపత్‌కుమార్, ఎంపీ వో శోభ ఉన్నారు. కరీంనగర్, దుర్గేడ్ పీఏసీఎస్‌ల చైర్మన్లు పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, తోట తిరుపతి జెండా ఎగుర వేశారు. తీగల గుట్టపల్లి చౌరస్తాలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్ మూల వెంకట రవీందర్‌రెడ్డి,

ఆర్‌బీవీఆర్‌ఆర్ బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి, బిర్లా ఇంటర్నేషనల్ స్కూల్‌లో చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథ్, నగనూర్ ఎస్సీఆర్ స్కూల్‌లో చైర్మన్ డాక్టర్ ఎం విజయమోహన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఆర్ యాకయ్య జెండావిష్కరణ చేశారు.

హుజూరాబాద్, ఆగస్టు 15: హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేశ్, ఏడీఏ సునీత, ఎంవీఐ కే వేణు, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, నాగార్జున డైయిరీ చైర్మన్ ప్రభాకర్‌రావు తమతమ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేశారు.

హుజూరాబాద్ రూరల్,అగస్టు15: హుజూరాబాద్ మున్సిపల్ ఆఫీసులో చైర్ పర్సన్ గందె రాధిక, తహసీల్దార్ కనుకయ్య, పోలీస్‌స్టేషన్లో టౌన్ సీఐ తిరుమల్, ఎంపీడీవో సునిత, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, తుమ్మనపల్లి నగర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఉన్నారు.

కమలాపూర్, ఆగస్టు 15: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవి, మున్సిపల్‌లో చైర్మన్ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్‌లో సంపత్, మండల పరిషత్‌లో ఎంపీడీవో భూమేశ్, తహసీల్‌లో రమేశ్‌బాబు, మార్కెట్ యార్డులో కార్యదర్శి మల్లేశ్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలు, విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్స్, వార్డుల్లో కౌన్సిలర్లు పతాకావిష్కరణ చేశారు.

ఇల్లందకుంట ఆగస్టు 15: పీఏసీఎస్‌లో వైస్ చైర్మన్ కందాల కొంరెల్లి, తహసీల్దార్ రాణి, ఎంపీడీవో పుల్లయ్య, పోలీస్‌స్టేషన్‌లో రాజ్‌కుమార్, ఏకేపీలో రమాదేవి, ఏవో రజిత,

తిమ్మాపూర్: నుస్తులాపూర్‌లోని నమస్తే తెలంగాణ యూనిట్ ఆఫీసులో జెండావందనం చేస్తున్న బీఎం, బ్యూరో ఇన్‌చార్జి ప్రకాశ్‌రావు, ఉద్యోగులు, సిబ్బంది

సీతారామచంద్రస్వామి టెంపుల్‌లో ఈవో కందుల సుధాకర్ జెండాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.

సైదాపూర్, ఆగస్టు 15: తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో యాదగారి, ఎస్ఐ ఆరోగ్యం, సింగిల్ విండో చైర్మన్లు బిల్లా వెంకట్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సోమారపు రాజయ్య, దొంత సుధాకర్ తమ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

వీణవంక, ఆగస్టు 15: తహసీల్దార్ లక్ష్మణ్, మండల పరిషత్ ప్రత్యేకాధికారి కొమురయ్య, ఎంపీడీవో శ్రీధర్, ఎంపీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎస్ఐ తిరుపతి, ఐకేపీలో ఏపీఎం కొమురయ్య తమ ఆఫీసుల్లో పతాకావిష్కరణ చేశారు. నాయకులు ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, దాసారపు రమేశ్, శ్రీకాంత్, కుమార్, శ్యామ్, రాజమౌళి, కృష్ణచైతన్య, అశోక్, కొమురయ్య ఉన్నారు.

మానకొండూర్, ఆగస్టు 15 : మండల ప్రత్యేకాధికారి డీఆర్డీవో శ్రీధర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సీఐ సదన్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, ఫైర్ అధికారి భూదయ్య, చాణక్య స్కూల్ కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. వేదపాఠశాలలో జీవీఆర్ బహుమతులు అందించారు. మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్‌కుమార్ ఉన్నారు.

మానకొండూర్ రూరల్, ఆగస్టు 15: తహసీల్దార్ బండి రాజేశ్వరి జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు నోట్ బుక్స్, స్వీట్లను పంపిణీ చేశారు. ఎలక్షన్ డీటీ రాకేష్, డీటీ సమ్మయ్య, ఎస్ఏ సత్యనారాయణ, గిర్దవార్లు జయ లక్ష్మి, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

శంకరపట్నం, ఆగస్ట్ 15 : మండల ప్రత్యేకాధికారి నాగార్జున, తహసీల్దార్ భాస్కర్, ఎస్ఐ కొత్తపల్లి రవి, ఏవో శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, కేజీబీవీ ఎస్ఓ మాధవి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీల మండలాల అధ్యక్షులు, నాయకులు మహిపాల్, బసవయ్య, ఐలయ్య, రాజిరెడ్డి జెండాలు ఎగురవేశారు. కేశవపట్నం జడ్పీ హైస్కూల్‌లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ విద్యార్థులు భారీ జాతీయ పతాకంతో ర్యాలీ తీశారు. బీజేపీ నేత రాసమల్ల శ్రీనివాస్ కరీంపేట్ స్కూల్‌లో నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. ఎంపీడీవో గోల్కొండ క్రిష్ణప్రసాద్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

తిమ్మాపూర్ రూరల్, ఆగస్టు15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. శ్రీ చైతన్య పాఠశాలలో అంబేద్కర్ వేషధారణలో చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

తిమ్మాపూర్,ఆగస్టు15: ఎల్ఎండీ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవోలో స్పెషల్ ఆఫీసర్ రవీందర్, సీఐ స్వామి జెండావిష్కరణ చేశారు.

చిగురుమామిడి, ఆగస్టు 15: తహసీల్దార్ మద్దసాని రమేశ్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, ఎస్ఐ బండి రాజేశ్, ఏవో రంజిత్ కుమార్, కస్తూర్బా స్కూల్ ఎస్ ఓ సుజాత, హెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఐకేపీ మండలాధ్యక్షురాలు కోల హరిణి, విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, సహకార బ్యాంకు మేనేజర్ గూడూరి అనిత, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సంపత్, వైద్యాధికారి సన్నీల్ల రాజేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు. మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, కరివేద మహేందర్‌రెడ్డి ఉన్నారు. చిగురుమామిడి, పీచుపల్లి ల్లోని అమృత్ సరోవర్ ఈజీఎస్ పనుల వద్ద ఎంపీడీవో ఖాజామోయినొద్దీన్ జెండా ఎగురవేశారు. ఏపీవో రాజయ్య, కార్యదర్శి రమేశ్, టీఏలు అంజలి, వెంకటేశ్, ఎఫ్ఏ రమేశ్ ఉన్నారు.

గన్నేరువరం,ఆగస్టు15: ఎంపీడీవో శంకర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తాండ్ర నరేశ్, ఎమ్మార్వో నరేందర్, ఐకేపీ ఏపీఎం లావణ్య జెండావిష్కరణ చేశారు.

చొప్పదండి,ఆగస్టు15: ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎస్ఐ అనూష, ఏఎంసీ చైర్మన్ మహేష్, విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి జెండావిష్కరణ చేశారు.

**రాగంపేట వ్యవసాయ క్షేత్రంలో**

మండలంలో రాగంపేట వ్యవసాయ క్షేత్రంలో రైతులు సైనికులు సైనికుల కుటుంబ సభ్యులతో కలిసి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పతాకావిష్కరణ చేశారు.

రామడుగు, ఆగస్టు15: రామడుగు ప్యాక్స్ ఆఫీసులో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏవో యా స్మిన్, ఎంతేవో అంబటి వేణుకుమార్, ఎస్ ఐ సురేందర్, వైద్యాధికారులు డా. రమేశ్, డా, గ్రీష్మాన్యా తమతమ ఆఫీసుల ఆవరణలో పతాకావిష్కరణ చేశారు. గోపాల్‌రావు పేట బస్టాండ్ వద్ద నేచర్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ జెండాను ఎస్ఐ సురేందర్ ఎగురవేశారు. వెలచాల సరస్వతీ హైస్కూల్లో ట్రైనీ ఐఏఎస్ నందాల సాయికిరణ్‌ను మాజీ సర్పంచ్ వీర్ల సరోజన, కొండగట్టు ఆలయ మాజీ డైరెక్టర్ బండపెల్లి యాదగిరి సన్మానించారు.

గంగాధర, ఆగస్టు 15: బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జెండాను ఆవిష్కరించారు. సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలా గౌడ్, వెలిచాల తిరుమలరావు, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, సీడీపీవో కస్తూరి, ఎస్ఐ కిరణ్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఏపీఎం పవన్‌కుమార్, ఏవో రాజు, సబ్ రిజిస్ట్రార్ అఫ్జల్‌ఖాన్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మాల మహానాడు అధ్యక్షుడు సురేశ్ జెండాలను ఆవిష్కరించారు.

రాంనగర్: జెండావిష్కరణ అనంతరం వందన సమర్పణ చేస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

జిల్లా కోర్టు ఆవరణలో జెండావందనం చేస్తున్న ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ

కమాన్‌చౌరస్తా: జెండా వందనం చేస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

రామడుగు: ట్రైనీ ఐఏఎస్ సాయికిరణ్‌ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ వీర్ల సరోజన

హుజూరాబాద్: జెండావందనం చేస్తున్న ఏడీఏ సునీత

మానకొండూర్: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

చొప్పదండి: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు

## బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

కార్పొరేషన్, ఆగస్టు 15: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. తీగలగుట్టపల్లిలోని కేసీఆర్ భవన్‌లో, కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గంగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన కేసీఆర్ భవన్‌లో జెండా ఎగురవేయడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఉన్నారు.

## రైస్‌మిల్లు వద్దే..వద్దు

శంకరపట్నం, ఆగస్ట్ 15: ఆముదాలపల్లిలో రైస్‌మిల్లు నిర్మించవద్దని రైతులు, స్థలాల యజమానులు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా దొంగల తిరుపతి, ఎర్ర సంపత్, ఎర్ర సాంబయ్య మాట్లాడారు. గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ గ్రామ శివారు 271 సర్వే నంబర్‌లో స్థలం కొనుగోలు చేసి బండ్ల బాటను పెద్ద రోడ్డుగా చూపి, రైస్‌మిల్లు నిర్మించేందుకు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆ స్థలాన్ని ఆనుకుని 269, 270 , 274 సర్వే నంబర్లలో పలువురు రైతులకు చెందిన వ్యవసాయ భూములు, నాలా కన్వర్షన్ చేసిన స్థలం ఉందని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే మిల్లును నిలిపివేయించాలని డిమాండ్ చేశారు. కాగా తాను నిబంధనల మేరకే రైస్ మిల్లు నిర్మాణానికి పూనుకున్నట్లు గాజుల శ్రీనివాస్ తెలిపారు.

## అమ్మే భారమైంది

తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు

మానకొండూర్ రూరల్, ఆగస్టు 15: నవమాసాలు కనీ పెంచి పెద్ద చేసిన తల్లే ఆ కొడుకులకు భారమైంది. ఆ మాతృమూర్తిని ఇంట్లోంచి గెంటేసిన అమానవీయ ఘటన వెల్దిలో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. వెల్దికి చెందిన వడ్లూరి మల్లమ్మ (75)కు ఇద్దరు కొడుకులు. గ్రామంలోనే నివసిస్తున్నారు. వయోభారంతో ఉన్న తల్లి బాగోగులను కొడుకులు పట్టించుకోవడంలేదు. గురువారం తల్లిని ఇంట్లోంచి గెంటేశారు. సీఐ సదన్‌కుమార్ చేరుకొని వృద్ధురాలితో మాట్లాడారు. పోలీసులను చూసిన ఆ వృద్ధురాలు గుండెలవిసేలా రోదించింది. తన భర్త కనకయ్య విశ్రాంతి ఉద్యోగి అనీ, ఏడాది కింద చనిపోయాడనీ, అప్పటి నుంచి కొడుకులు కిష్టయ్య, కిరణ్ కుమార్ నెలవారీగా వంతులు పెట్టుకొని పోషించారని, కానీ కొద్ది రోజులుగా అన్నం పెట్టడం లేదని వాపోయింది. తన భర్త సంపాదించిన భూమి, ఇల్లు ఇద్దరికీ పంచానని, కనీసం తన భర్త ఫొటోను కూడా ఇంట్లో పెట్టనివ్వకుండా ఆరు బయట పడేశారని కన్నీరుమున్నీరైంది. దీంతో వృద్ధురాలిని సీఐ ఇంట్లోకి తీసుకెళ్లారు. మే మున్నామంటూ అభయమిచ్చారు. కొడుకుల్లో ఒకరు హైదరాబాద్‌కు వెళ్లిపోగా, అందుబాటులో ఉన్న ఒకరిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. తల్లి బాగోగులు చూడాల్సిన బాధ్యత పిల్లలదేనని, పట్టించుకోకపోతే సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ: విద్యార్థి దుర్మరణం

శంకరపట్నం, ఆగస్ట్ 15: మొలంగూర్ శివారులోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద, బుధవారం రాత్రి ఓ లారీ బైక్‌ను ఢీకొన్న ఘటనలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి దుర్మరణం చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. లింగాపూర్‌కు చెందిన గౌరవేని ప్రశాంత్, , చల్లూరి నిఖిల్ (15) తో కలిసి బుధవారం రాత్రి బైక్‌పై మొలంగూర్ శివారులోని పెట్రోల్ బంక్‌కు వచ్చారు. బాటిల్‌లో పెట్రోల్ తీసుకుని తిరిగి వెళ్తుండగా, బైక్‌ను వేగంగా వస్తున్న లారీ ఢీకొన్నది. నిఖిల్ ఎగిరి కింద పడగా, తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు. ప్రశాంత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కాగా నిఖిల్ మెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. మృతుడి తల్లిదండ్రులు చల్లూరి రజిత–శ్రీనివాస్ కూలి చేసుకుని జీవిస్తారు. కుమారుడి మరణంతో గుండెలవిసేలో రోదించ